# విశాలాంధ్ర

## ప్రకాశం బాపట్ల

ఆదివారం 12 జనవరి 2025 8 పేజీలు


# పోరాట యోధుడు ఓబన్న

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వడ్డే ఓబన్న గొప్ప పోరాటయోధుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఓబన్న జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం ప్రకాశం భవనంలో జరిగిన జయంతి కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ . నూకసాని బాలాజీ, ఒంగోలు ఎమ్మెల్యే.దామచర్ల జనార్ధన్‌రావు, జాయింట్ కలెక్టర్ .ఆర్. గోపాల కృష్ణతో కలిసి ఆయన పాల్గొ న్నారు. తొలిత ఓబన్న చిత్రపటానికి పూల మాల వేసి వీరు పుష్పాంజలి ఘటించారు. అనంతరం డిఆర్ఓ బి.చిన ఓబులేసు అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 1807 లో ప్రస్తుత నంద్యాల జిల్లా సంజామల మండలంలోని నొస్సం గ్రామంలో ఓబన్న జన్మించారని తెలిపారు. అప్పట్లో గ్రామ రక్షకునిగా (తలారి) పని చేశారని చెప్పారు. బ్రిటిష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. సుమారు 9వేల మంది స్థానికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలు పెట్టారని, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి నేతృత్వంలో సాగిన ఈ ఉద్యమంలో ఓబన్న కీలక పాత్ర పోషించా రని చెప్పారు. తొలి స్వాతంత్ర్య సంగ్రామంగా చెప్పుకునే 1857 నాటికంటే ముందే బ్రిటిష్ పాల కులకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఓబన్న ధైర్య సాహసాలు అసాధారణమని మంత్రి కొనియాడారు. ఇంతటి గొప్ప పోరాట యోధుడి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తొలి సారిగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఎంపీ మాట్లాడుతూ ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వ హించడం హర్షనీయమన్నారు. మే యర్ మాట్లాడుతూ పోరాట ప్రతిభకు ప్రతిరూపంగా ఓబన్న నిలిచారని కొనియాడారు. బాలాజీ మాట్లా డుతూ ఓబన్న గొప్ప బి.సి. నాయ కుడని అభివర్ణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగతా 2 లో ...

## ప్రశాంతంగా ఇస్తిమా

**విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :** నిజాముద్దీన్ తబ్లీగ్ ఇస్తిమా చివరి రోజు జరుగుతున్న సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ ప్రభుత్వ ఐటిఐ కాలేజీ ప్రదేశంలోని అక్కడి భద్రత, ట్రాఫిక్ మరియు బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు తెలియజేసారు. మూడు రోజుల పాటు జరిగిన ఇస్తిమాకు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నలుమూలల నుండి వేలాది మంది ముస్లింలు పాల్గొని, భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు చేశారని, సభాస్థలి నుండి నమాజ్ చేసిన అనంతరం బయటికి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఎగ్జిట్ పాయింట్ నందు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చూడాలని, పార్కింగ్ ప్రదేశాల నుండి వాహనాలను వరుసక్రమంలో పంపించాలని, బందోబస్తుకు వచ్చిన సిబ్బంది అందరూ ఇస్తామా ప్రదేశం నుండి ప్రజలు వెళ్లే వరకు విధుల్లో ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని,60 సీసీ కెమెరాలు మరియు 8 డ్రోన్ కెమెరాలతో జరుగుతున్న కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడ ట్రాఫిక్ జామ్ జరగకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ముస్లిం సోదరులు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సైలు, ఇస్తిమా కమిటీ సభ్యులు ఉన్నారు.

## కోడిపందేలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

- ❑ డ్రోన్ కెమెరా పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు
- ❑ బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సంక్రాతి పండుగ పురస్కరించుకొని కోడిపందేలు,పేకాట,మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు పేర్కొన్నారు.నిరంతరం డ్రోన్ కెమెరాలు పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేశామన్నారు.బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వులు మేరకు బాపట్ల సబ్ డివిజన్ డిఎస్పి రామాంజనేయులు సంక్రాంతి పండుగ సందర్భంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి కోడిపందేలు,పేకాట, మట్కా లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు,జూదం,మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నా రన్నారు.బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి కోడి పందేలు,జాదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతంలో బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు.సదరు ప్రదేశాలపై,నిర్వాహకులపై ప్రత్యేక్ష నిఘా మిగతా 2 లో ...


ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు 8 లో ...

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు ఏది? 3 లో ...


# గోకులాలతో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

- ☞ రూ.14.76 కోట్లతో 683 గోకులాల నిర్మాణం
- ☞ బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో పలు ప్రారంభం
- ☞ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : గోకులాల నిర్మాణాలతో పాడి పరిశ్రమకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని,తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని,రైతులకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.నియోజకవర్గ పరిధిలోని గోవాడ గ్రామంలో పర్యటించిన నిర్మాణం పూర్తి చేసుకున్న పలు గోకులాలను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తరువాత పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 12,500 గోకులాలను నిర్మించినట్లు మంత్రి వివరించారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో కేవలం 260 గోకులాలను మాత్రమే నిర్మించిందని మంత్రి తెలిపారు.ఇటువంటి చర్యలతో పాడి పరిశ్రమ మిగతా 2 లో ...

# ఘనంగా వడ్డెర ఓబన్న జయంతి

విశాలాంధ్ర-సింగరాయకొండ : బీసీల ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో వడ్డెర నాయకులు వల్లెపు రవి ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు శనివారం సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తన్నీరు సుబ్బారావు, తన్నీరు రమణయ్య, బెల్లంకొండ కృష్ణ, మండే వెంకటేశ్వర్లు, వల్లెపు రాఘవులు, తన్నీరు కృష్ణయ్య, కుంచాల శ్రీను, గుంజి ప్రభుదాస్, తన్నీరు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**పూల సుబ్బయ్య శాంతిభవన్‌లో....**

విశాలాంధ్ర-మార్కాపురం: దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపి అమరుడైన స్వర్గీయ వడ్డే ఓబన్న ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ దేవేండ్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలు శనివారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు నల్లబోతుల శ్రీనివాస్, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు దేవేండ్ల ఏడుకొండలు, బత్తుల శ్రీను, గుంజ రాములు, తిరుపతి వెంకటేశ్వరరావు, ఓర్సు రోశయ్య, పల్లెపు పాపయ్య పాల్గొన్నారు.

**బీసీ సంఘం కార్యాలయంలో :-**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలు స్థానిక బిసి సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ ఓబన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## ఓబన్న ధైర్య సాహసాలు అసాధారణం

మొదటి పేజీ తరువాయి

స్వాతంత్ర్య పోరాటవీరులను స్మరించుకోవడం సముచితమన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో అప్పట్లో కిందిస్థాయి ఉద్యోగిగా ఉన్న ఓబన్న దీక్షాదక్షతలు నేటి ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. వడ్డెర సంఘం నాయకులు వల్లెపు రాఘవులు, కుంచాల వెంకటేశ్వర్లు, తన్నీరు ఆంజనేయులు, శివప్రసాద్ మాట్లాడుతూ ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారికంగా ఒంగోలులో ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని సందర్భంగా వారు కోరారు. దీనిపై మంత్రి తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. వచ్చే ఏడాది ఓబన్న జయంతిని అధికారిక విగ్రహం వద్ద నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రియాజ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, జిల్లా బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ .ఎం.వెంకటేశ్వరరావు, స్టెప్ సి.ఈ.ఓ. శ్రీమన్నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## కోడిపందేలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

ఉంచుతూ ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేసాం,సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా,పందాలు నిర్వహణకు స్థలాలు,భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ విహారయాత్రలకు స్టేషన్‌లో సమాచారం తెలపాలన్నారు.సంక్రాంతి పండుగకు సెలవులుపై వెళ్ళు వారు ఇంటిలో బంగారం,వెండి ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో,లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలన్నారు.దొంగతనాలను అరికట్టుటలో,అవాంఛనీయ సంఘటనలు నివారించడంలో, కోడిపందాలు,పేకాట,ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత ఎస్.హెచ్.ఓకి లేదా డయల్ 112కు కాల్ చేసి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుచున్నామన్నారు.సంక్రాంతి పండుగ నిమిత్తం ఊరికి వెళ్లివారు తగు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని డిఎస్పీ రామాంజనేయులు తెలిపారు.ద్విచక్ర వాహనము నడపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ,బాపట్ల టౌన్ సీఐ రాంబాబు,బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు,రూరల్ ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోకులాలతో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు.నిధులు దుర్వినియోగం తప్ప పాడి పరిశ్రమ అభివృద్ధికి గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు.

**- స్థానిక సమస్యల పరిష్కారం :**

బాపట్ల జిల్లాలో శనివారం గోకులాలు ప్రారంభోత్సవంతో పాటు సీసీ రోడ్లు,డ్రైన్లు వంటి పలు అభివృద్ధి పనులు మంత్రి ప్రారంభించారు.మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను స్థానికులు కలిసి పలు అభ్యర్థనలు చేశారు.దీనిపై వెంటనే స్పందించిన మంత్రి ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.ఒక్కో గోకులాన్ని సుమారు రూ.2.30 లక్షలతో నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.దీనితో గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి,తద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇటువంటి అనేక పథకాల ద్వారా గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తుందని ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీప్రఖర్ జైన్,పలువురు నేతలతో పాటు అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

## కల్తీ పాలకు పాల్పడితే కఠిన చర్యలు

**దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ**

విశాలాంధ్ర-ముండ్లమూరు : పాల విక్రయదారులు తమ లాభాపేక్ష కోసం కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ అన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి, కురిచేడు మండలాలకు సంబంధించిన ప్రాంతాలలో కల్తీ పాలపై జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. తనిఖీల అనంతరం దర్శి సీఐ వై రామారావు, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు ఎస్ఐలు వై నాగరాజు, ఎస్ మల్లికార్జునరావు, ఎం శివలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు 100,200 ఆదాయం కోసం పాల్పడడం హేయమైన చర్య అన్నారు. నిత్యం కల్తీ పాల విషయంపై తనిఖీలు నిర్వహించి కల్తీ అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో పాల ఉత్పత్తి దారులు ఎవరైనా కల్తీకి పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పాల కేంద్రాల నిర్వాహకులకు సైతం కల్తీ కి పాల్పడేవారు పట్ల నిఘా ఉంచి అరికట్టేందుకు సహకరించా లన్నారు. కల్తీ పాల తయారీకి వినియోగించే విషకరమైన తొమ్మిది పాలకేన్ల ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పాల కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందేలు,జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సంక్రాంతి పండగను పురస్కరించుకొని జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు మరియు ఇతర ప్రాంతాల్లో కోడి పందాలు,పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా మరియు సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రకాశం జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయం క్రీడలు అయిన కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్,వాలీబాల్, ఫుట్ బాల్, క్రికెట్ మొదలగు క్రీడలు నిర్వహించుకోవాలని, పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలు తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పోలీసు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని, కోడి పందేలు, పేకాట స్థావరాలను గుర్తించి నిఘా పెట్టాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాలు పట్టుబడిన వ్యక్తులను బైండోవరు చేయాలన్నారు. స్థలాలను కేటాయించే వారిని గుర్తించి మంచి ప్రవర్తన కొరకు బైండోవరు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ - 112/100 కు లేదా పోలీసు వాట్సాప్ నంబరు 9121102266 కు సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం : సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి మరియు స్వతంత్ర టీవీ ఛానల్ ఆధ్వర్యంలో శనివారం రెడ్డి మహిళ కళాశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలలో అతి ముఖ్యమైన పండగ అయిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై. చలమయ్య గుంటక చెన్నారెడ్డి, ఆ సంస్థ జిల్లా కార్యదర్శి యల్లమందరెడ్డి ల చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది.

## ధనరాజ్ వైద్యానికి 'ముత్తుముల' సాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని అంబవరం గ్రామానికి చెందిన జీడిపల్లె ధనరాజ్ (27) ప్రైవేట్ విద్యుత్ లైన్ హెల్పర్‌గా పనిచేస్తూ మూడు రోజుల క్రితం విద్యుత్ స్తంభం పై మరమ్మతులు చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. మొదటగా కుటుంబ సభ్యులు గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తర్వాత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ధనరాజ్ ను పరీక్షించిన వైద్యులు అతని వైద్యానికి రూ. 12 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు తెలిపారు. నిరుపేదలైన ధనరాజ్ కుటుంబ సభ్యులు వైద్యానికి అధిక ఖర్చవుతుండడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే వెంటనే స్పందించి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికీ భరోసానిచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ధనరాజ్ వైద్యానికి ఆర్థిక సహాయం అందించే విధంగా చూస్తానని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. గడిచిన 24 గంటల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ ద్వారా రూ. 7 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో ధనరాజ్ తల్లి రత్నకుమారికి ఎల్‌ఓసీని తమ కుటుంబ సభ్యుల ద్వారా అందచేశారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి కుటుంబ సభ్యులు, బంధువులు ధన్యవాదములు తెలిపారు.

## కిట్స్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మార్కాపురం : కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ముందస్తుగా శనివారం విద్యార్థులు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలు రంగురంగుల ముగ్గులు వేశారు. అలాగే విద్యార్థులు గాలి పటాలను ఎగురవేస్తూ ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు. కళాశాల చైర్మన్ అన్నా రాంబాబు, దుర్గ కుమారి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెరల్స్ గ్రానైట్ అధినేత చలువాది మృతి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం బుధవాడ లో గల పెరల్స్ (గ్రానైట్స్) చైర్మన్ మరియు వరలక్ష్మి ఎక్స్‌పోర్ట్స్ అధినేత అయినా చలువాది నాగేశ్వరరావు శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. చలువాది నాగరాజు, మనుమడు సాకేత్ వారి మృతితో సోక సంద్రంలో మునిగారు.

## పేక్షావలిని పరామర్శించిన కామూరి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ముక్తాపురం సమీపంలో రోడ్డు ప్రమాదంలో గా యపడ్డ రెడ్డిచర్ల గ్రామానికి చెందిన షేక్షావలిని గిద్దలూరు వైసీపీ నాయకులు మనోజ్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి పరా మర్శించారు. స్వయంగా వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. షేక్షావలిని ఆయనతోపాటు కార్యకర్తలు పరామర్శించారు.

## మారం వెంకారెడ్డికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-చీమకుర్తి : శుక్రవారం గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ మద్రాస్ వారిచే ఆధ్యాత్మిక సేవా రంగాలకు తను చేసిన కృషికి గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రశంసాపత్రాన్ని పొందిన విషయాన్ని తెలుసుకున్న మారం యూత్ ఫోర్స్ మరియు అభిమానులు శుక్రవారం రాత్రి మారం వెంకారెడ్డికి చీమకుర్తిలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జవహర్ నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ జవహర్, మారం యూత్ అధ్యక్షులు దండు మధుసూదన్ రెడ్డి, బదే దశరథరామిరెడ్డి, మారం పురుషోత్తం రెడ్డి, చింత గింజల అశోక్, ఆలపాటి నరసింహారావు, పేరం శ్రీనివాస్ రావు, యూత్ ఫోర్స్, అభిమానులు, తదితరులు మారం కి ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎరిక్షన్‌బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెం మండలం మొగుళ్లపల్లి గ్రామంలో రూ.6.30 లక్షల విలువైన మూడు గోకులం షెడ్‌లను ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బయ్య, బోయలపల్లి సర్పంచ్ పాలడుగు వెంకట కోటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఓ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మునగల సుబ్బమ్మని పరామర్శించిన పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి మాతృమూర్తి మునగల సుబ్బమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చెయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి శనివారం శీలంవారిపల్లి లోని సుబ్బమ్మ నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశీరెడ్డి, కెవి నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు, మునగల వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్,సున్నా నారాయణ పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు ఏది?

- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరు
- 12 మంజూరుకాగా, తొమ్మిది మాత్రమే బిగింపు
- స్తంభాలు వేసి సామగ్రి మరిచిన అధికారులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఎస్టీ రైతులకు బిగించాల్సిన ట్రాన్స్‌ఫార్మర్ల్లు, సామగ్రిని పక్కదారి పట్టించారు. దీంతో అధికారులు తమ పొట్టకొట్టారని ఎస్టీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెర్లోపల్లెతండాలోని ఎస్టీ రైతులు పంట సాగుకు అవసర మైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు కోసం గత టీడీపీ హయాంలో ఎస్టీ కార్పొరేషనుకు దరఖాస్తు పెట్టు కొన్నారు. అప్పటి ఎస్టీ కార్పొరేషన్ విభాగం అధి కారులు గ్రామంలో 12 ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. ఆ తరువాత ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారింది. 2022 చివరిలో వైసీపీ నాయకులతో కలిసి ఎస్టీలు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో 9మాత్రమే బిగించినట్లు రైతులు తెలిపారు. వాటిని కూడా పూర్తిస్థాయి సామగ్రితో బిగించ లేదు. ఇక మిగిలిన 3 బిగించకుండా స్తంభాలు వేసి వదిలేశారు. తమ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆరేళ్లుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు పాత్లావత్ రాములు నాయక్, పి.బోడే నాయక్, పి. శ్రీనునాయక్, పి. మంత్రునాయక్, పి. వెంకటేశ్వర నాయక్, పి. బాలునాయక్. పి. బాలాజీ నాయక్ కోరుతున్నారు. ట్రాన్సుఫార్మర్ లేకపోవడంతో పొలాలకు విద్యుత్ సరఫరా ఉండడం లేదని, మోటార్లతో నీళ్లు పెట్టు కొనే వసతి లేక తమ పొలాలు దెబ్బ తింటున్నా యని రైతులు వాపోతున్నారు. దీనిపై ఏఈ అల్లూరయ్యను వివరణ కోరగా స్పందించేందుకు నిరాకరించారు.

**ట్రాన్స్‌ఫార్మర్లు అమ్ముకొన్నారని ఆరోపణ :** నూరుశాతం రాయితీతో తమకు మంజూరైన ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ శాఖ అధికారులు అమ్ముకొన్నారని పలువురు రైతులు ఆరోపించారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇక ఎస్టీలకు బిగించిన కూడా పాతవి నాసిరకం ఉన్నవాటిని తెచ్చారని విమర్శించారు. కొత్తవాటిని కూడా అధికారులు అక్రమంగా అమ్ముకున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని వెళ్ళు పల్లె, వెంగల్రెడ్డిపల్లె గ్రామాలలోని రైతులు నవంబర్ 25వ తేదీన దాదాపు 50 ఎకరాలలో పది మంది రైతులు శనగలో గడ్డి ఎక్కువ ఉందని వెంగల్ రెడ్డి పల్లె లోని విజయ ఫెర్టిలైజర్ షాప్ నందు గడ్డి మందు తెచ్చి ఆ రైతులు శనగ పంట పైరు లో పిచికారి చేయగా శనగ మొత్తం నల్లగా మాడిపోయి పంట నష్టం జరిగిందని ఆ నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని శనివారం సిఐటియు నాయకులు టి ఆవులయ్య దెబ్బతిన్న పంటను పరిశీలించడం జరిగింది. సందర్భంగా సిఐటియు నాయకులు టి ఆవుల య్య మాట్లాడుతూ రైతులను మోసం చేసిన విజయ ఫెర్టిలైజర్స్ షాప్ పై చర్యలు తీసుకో వాలని ఆ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతుకు జరిగిన నష్టం పై అంచనా వేసి ఏ కంపెనీ మందు అయితే రైతు పిచికారి చేశాడు ఆ కంపెనీ యజమాన్యంపై ,అమ్మిన ఫెర్టిలైజర్ షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు న్యాయం జరగకపోతే కార్మిక సంఘాలుగా ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## గిద్దలూరు-రాచర్ల రైల్వే ఫ్లై ఓవర్ పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు-రాచర్ల రైల్వే ఫ్లై ఓవర్ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని రైల్వే గతి శక్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌లను బీజేపీ నాయకులు కలిసి కోరడం జరిగింది. ప్రధాన మంత్రి గతి శక్తి ద్వారా రూ.150 కోట్లును కేంద్రం 2023 డిసెంబర్ లో నిధులను విడుదల చేసింది, కావున ప్రజల ట్రాఫిక్ సమస్యను, చిరకాల సమస్యలను ఎంపీ మాగుంట శ్రీనివాసులు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని రైల్వే గతి శక్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏం జగన్‌మోహన్‌రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజ నీర్ నంద్యాల డివిజన్ తిరుమలరావు ను కంభం లో కలిసి కోరడం జరిగింది. జిల్లా బీజేపీ అధికా ర ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఉపాధ్య క్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్‌వలీ షఫీ, సీనియర్ నాయకులు పళ్ళెం శ్రీనివాసులు,సీనియర్ నాయ కులు బాదం మనోహర్,సీనియర్ నాయకులు సాయి రెడ్డి,కంభం బీజేపీ మండల అధ్యక్షులు బాదం కిషోర్,చెపురి శివనాగేంద్ర,పులిపాటి మహేష్,కనమర్లపూడి బాల సుబ్బయ్య,సంజీవుల వెంకటేశ్వర్లు, సూరె చెన్న కేశవులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-జరుగుమల్లి : చనిపోయిన బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి స్నేహితుల ఔన్నత్యాన్ని చాటుకున్న సంఘటన జరుగుమల్లి మండలం పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. తనతో పాటు 25 సంవత్సరాలు క్రితం టెన్త్ క్లాస్ చదివిన సహచర మిత్రుడు టి .శ్రీహరి (40) ఈ నెల 2 వ తేదీన హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. అతని భార్య, కుమార్తె జాగృతి, ఒక బాబు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న తోటి విద్యార్థులు రూ. 65,100ల ఆర్థిక సహాయాన్ని శ్రీహరి కుమార్తె జాగృతి పేరు మీద పోస్టు ఆఫీసులో సుకన్యా సమృద్ధి యోజన పథకం లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసారు.

ఈ కార్యక్రమంలో తోటి విద్యార్థులు నారాయణ మూర్తి, బాల సత్యం,ఆంజనేయులు, రమేష్, శర్మకోటి, రమేష్, బాలకృష్ణ ,తిరుపతి స్వామి, తదితరులు పాల్గొని తమ మిత్రుడుకి ఘనమైన నివాళులర్పించారు.

## గోకులం షెడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని గంటవానిపల్లి, రామచంద్ర కోట, పెద్ద బొమ్మలాపురం,తదితర గ్రామాల్లో శనివారం గోకులం షెడ్డును టీడీపీ నాయకులు ప్రారంభోత్స వం చేసారు. ఈ సందర్భంగా మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన, లబ్దిదారులు నిర్వహించుకున్న గోకులం షెడ్డును టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి వెంకటే శ్వర్లు,కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, పి. రంగస్వామి నాయక్, గంటవాని పల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర రెడ్డి మరియు టీడీపీ నాయకులు రామచంద్ర కోట టీడీపీ నాయకులు దర్శనం దేవయ్య, రిబ్బన్. కటింగ్ చేసి ప్రారంభించారు. ఈసీ చాణిక్య మరియు ఉపాధి హామీ,సిబ్బందిపాల్గొన్నారు.

## ధర్మ జీవనమే ముక్తి మార్గం

### బౌద్ధ భిక్షు బోధి హీన

విశాలాంధ్ర-ఒంగోలు : మానవుడు ధర్మమార్గంలో జీవించటం ద్వారానే ముక్తిని సాధించగలడని ధర్మపథమే సమాజానికి శ్రీరామరక్ష అని శ్రీలంకు చెందిన బౌద్ధ భిక్షువు బోధి హీన అన్నారు. శనివారం ఆయన స్థానిక అన్న వరప్పాడులోని శివం ఫౌండేషన్‌కు విచ్చేశారు. ఆయనకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన అక్కడి గంగా పార్వతీ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీ కాశీనాయన స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిరుపేద మహిళ పెదకత్తుల కోటేశ్వ రమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం బౌద్ధభిక్షువు బోధిహీన్ చేతులమీదుగా అనాధలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ ఏ.ఆర్.ఏఎస్పీ అశోక్‌బాబు, తన్నీరు సురేష్ పాల్గొన్నారు.

## విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర-సీఎస్‌పురం :** విలువలతో కూడిన పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని కదిరి బాబురావు అగ్రికల్చరర్, హార్టికల్చర్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి అన్నారు. విశాలాంధ్ర 2025 నూతన క్యాలెండర్‌ను శనివారం శీలంవారిపల్లిలోని కదిరిబాబురావు అగ్రికల్చర్ కాలేజీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కదిరి పార్ధసారధి మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా ఉన్నది ఉన్నట్టు రాసే పత్రిక విశాలాంధ్ర మాత్రమేనని ఆయన అన్నారు. విశాలాంధ్ర స్థాపించినప్పటి నుంచి నేటికి ఒక్కరోజు కూడా మూతపడినట్లు చరిత్రలో లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాశిరెడ్డి, టీడీపీ నాయకులు మాలకొండయ్య, కదిరి లక్ష్మమ్మ నరసయ్య కాలేజీ చైర్మన్ చలపతిరావు, విశాలాంధ్ర రిపోర్టర్ సంగిశెట్టి పీరయ్య నాయుడు, కాలేజీ సిబ్బంది ఎస్‌కె నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్లు ప్రారంభం

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** పల్లె పండుగలో భాగంగా శనివారం వెలిగండ్ల మండలం లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పశువుల షెడ్లను మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ టీడీపీ మండల నాయకులు ప్రారంభించారు. మొదటి విడతగా లో 57.50లక్షల వ్యయం తో 25మంది లబ్ధిదారులను ఎంపిక చేసి అత్యంత వేగంగా నిర్మాణం చేయటం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన షెడ్లు నిర్మాణం వివిధ దశలలో ప్రగతిలో ఉండగా ఇప్పటికే 17 షెడ్లు పూర్తి చేయటం జరిగింది. రామగోపాలాపురం, రామలింగాపురం, గన్నవరం గ్రామ పంచాయతీ లలో పూర్తి చేసిన షెడ్లను ప్రారంభించారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాసనాయక్, కొండు విజయ భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగ కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి( పైలెట్), సానా జైపాల్ రెడ్డి, చిలకల వెంకటేశ్వరరెడ్డి, బొబ్బ రమణ రెడ్డి ,రావి శ్రీను, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, యేరువ చెంచి రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**విశాలాంధ్ర-సీఎస్‌పురం :** స్వర్గీయ కటికల శ్రీధర్, ఎస్‌వి ప్రసాద్ జ్ఞాపకార్థం కేఎస్ రాయల్ క్రికెట్ పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన సీఎస్‌పురంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్‌ను శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కేఎస్ రాయల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. అదే విధంగా క్రికెట్ పోటీల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీరాం పద్మావతి, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, టీడీపీ నాయకులు అట్లూరి రామకృష్ణం రాజు, బత్తుల వెంకటాద్రి, యూనిట్ ఇన్‌ఛార్జి చావా శేఖర్, జె లక్ష్మీదేవి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, తోట చిన్న, మారెళ్ల రవికుమార్, తోట వెంకటేశ్వర్లు, జెపి రాజు మాదిగ, బలభద్ర రవి, నాయి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు భోగి పండ్లు ఎందుకు పోస్తారు?



**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** తెలుగు ప్రజలు జరుపుకొనే అతిపెద్ద పండుగ సంక్రాంతి. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలు ఈ పండుగను నాలుగు రోజులపాటు ఘనంగా జరుపుకొంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందేలు.. ఇలా సంకాంత్రి వచ్చిందంటే ఆ సందడే వేరు. ఈ పండుగ తొలి రోజును 'భోగి'గా, రెండో రోజును 'మకర సంక్రాంతి'గా, మూడో రోజును 'కను మ'గా పిలుస్తారు. నాలుగో రోజును 'ముక్కనుమ' అంటారు. మకర సంక్రాంతి ముందు రోజు జరుపుకొనేదే భోగి పండుగ. ఇది ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా జీవనం సాగించే రైతుల పండుగ. ప్రతి లోగిలీ ధాన్యరాశులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. గతంలో అనుభవించిన కష్టాలకు ముగింపు పలుకుతూ 'భోగి'తో భోగ భాగ్యాలను తమ జీవితంలోకి ఆహ్వానిస్తారు. గోదాదేవి రంగనాథుణ్ని చేపట్టిన రోజు కూడా ఇదే. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి. భోగి మంటల్లో పాత వస్తువుల్ని వేయడం ఎప్పటి నుంచో ఉన్న ఆచారం. భోగి రోజు చేసే బొమ్మల కొలువు, ముత్తె దువులతో పేరంటం చేస్తారు. ము ఖ్యంగా భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. భోగిపండ్ల కోసం రేగుపండ్లు, చెరుకుగడలు, బంతి పూల రెక్కలు, చిల్లర నాణేలు వాడతారు. కొందరు శనగలు కూడా కలుపుతారు. రేగి పళ్లను పిల్లల తల మీద పోడం వల్ల శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని భావిస్తారు. భోగి పండ్లు పోయడం వలన పిల్లల మీద ఉన్న చెడు దృష్టి తొలగిపోతుంది. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. భోగి పండ్లను పోసి దాని ప్రేరేపితం చేస్తే, పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తారు. శివుణ్ని ప్రస న్నం చేసుకోవడానికి నరనారాయణులు బదరికా వనంలో ఘోర తపస్సు చేశారట. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురి పించారని చెబుతారు. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని ప్రతీతి. భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణానికి మరలుతాడు. ఆ రోజే మకర రాశిలోకి అడుగుపెడతాడు. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగు కారణంగా దీనికి అర్కఫలం అనే పేరు వచ్చింది. సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పోస్తారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై భోగి పండ్లను పోయవచ్చు.

## రేషన్ షాపుపై మాకేం సంబంధం...?

### ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్ వలి

**విశాలాంధ్ర-కురిచేడు :** స్థానిక పదవ నెంబర్ రేషన్ షాపు డీలర్ డీలరుపై రెవెన్యూ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ నిర్వహించగా ఉండవలసిన స్టాక్ కన్నా 16 టిక్కీలు ఎక్కువగా ఉన్నందున ఆ షాపు డీలర్ పై 6ఎ కేసు నమోదు చేసి షాపును తాళం చేసిన సంగతి విధితమే. ఈ క్రమంలో టీడీపీ నాయకులు పై డీలరు అభియోగం తెలుపుగా ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షులు మర్రి సుబ్బారావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాత పోలీస్ స్టేషన్ సమీపంలో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్ వలి మాట్లాడుతూ మూడు కోట్ల విలువ చేసే భవనాలు నిర్మించి పెట్టి అది చాలదు అన్నట్లుగా పేదల భూములు ఆక్రమించి ఆన్లైన్ యందు నమోదు చేసుకున్న వైఎస్ఆర్ పార్టీ నాయకుడు సయ్యద్ ఖాసిం టిడిపి నాయకుల పై నిందలు వేయడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు పదో నెంబరు షాపులో రేషన్ వ్యత్యాసం ఉన్నందున అధికారులు తనిఖీ చేసి డీలర్ పై 6ఎ కేసు నమోదు చేస్తే టీడీపీ నాయకులను నిందించటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. అలాగే ప్రజల భూములను ఆన్లైన్లో నమోదు చేసు కున్న దానిపై వెంటనే రెవెన్యూ అధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు సన్మానం

**విశాలాంధ్ర-సీఎస్‌పురం :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగంలో పరిశోధన చేసి మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా కనిగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల టీడీపీ అధ్యక్షులు పాల్గొని వెంగయ్యను పూలమాల, బొకేలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా డాక్టరేట్ పొందిన వెంగయ్యను టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, పామూరు, వెలిగండ్ల, హెచ్‌ఎంపాడు, పీసీపల్లి మండల పార్టీ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ముత్తురెడ్డి వెంకటరెడ్డి, వేమూరి రామయ్య, సానికొమ్ము తిరపతిరెడ్డి, తమ్మినేని శ్రీరాములురెడ్డి, టీడీపీ నాయకులు షేక్ ఫిరోజ్, వెంకటేశ్వర్లు, మన్నేపల్లి శ్రీనివాసులు, చినమాలకొండయ్య, సీఎస్‌పురం సర్పంచ్ శ్రీరాం పద్మావతి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర సెక్రటరీ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బత్తుల రమణయ్య, బండారు వెంకటరాముడు, బండారు మల్లికార్జున, ఉప సర్పంచి పాములపాటి నరసయ్య, కోసంకి వెంకటకొండయ్య, మాలకొండ్రాయుడు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, దేవండ్ల తిరుపతయ్య, రాయిన వెంకటేశ్వర్లు, నాయి నారాయణ, ముప్పాళ్ల శ్రీనివాసులు, మన్నేపల్లి కార్తీక్, వెంకటస్వామి, భూషణం, బత్తుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్నకు ఘన నివాళులు

**విశాలాంధ్ర-రాచర్ల :** గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం ఉదయం రాచర్ల మండలంలో పర్యటించారు. స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గౌతవరం గ్రామంలో వారి చిత్రపటానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద పార్లమెంటు నాయకులకు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 42 యూనిట్లకు సబ్సిడీ రుణాలు మంజూరు

**విశాలాంధ్ర-కొమరోలు :** కొమరోలు మండలానికి 42 యూనిట్ల రుణాల మంజూరుకు 92 లక్షల రూపాయలు మంజూరైనట్లు స్థానిక ఎంపిడిఓ సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 2024-25 సంవత్స రానికి బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాల కొరకు కలెక్టర్ టార్గెట్ అనేది ఇవ్వడం జరిగిందని, అందు లో కొమరోలు మండలానికి 33 యూనిట్లకు గాను 64 లక్షలు. ఈ డబ్ల్యూ ఎస్ యాక్షన్ ప్లాన్ కింద ఓబి ఎంఎంఎస్ 7 యూనిట్లకు గాను 12 లక్షలు, జనరిక్ మెడికల్ షాప్ ల కొరకు రెండు యూనిట్ల గాను 16 లక్షలు టార్గెట్లో నిర్ణయించడం జరిగింద ని, అలాగే ఈ ఓబి ఎంఎంఎస్ రుణాలు సంబంధించి ఈ డబుల్ ఎస్ వారికి ఈ బీసీ వారికి రెండు, రెడ్డి కులస్తులకు మూడు, కమ్మ కులస్తులకు ఒకటి, ఆర్యవైశ్యులకు ఒకటి మొత్తం కలిపి 7 యూనిట్లకు గాను 12 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, ఈ ప్రక్రియ 8వ తేదీ నుండి. 16వ తేదీ వరకు నమోదు చేసుకోనడానికి అవకాశం ఉందని కావున అర్హత కలిగిన బి సి ఎ బి సి బిబిసిడి అలాగే ఎకనామికల్లి వీకర్ సెక్షన్ వారు ఈ బీసీ రెడ్డి కమ్మ ఆర్యవైశ్య కులస్తులు ఆప్లై చేసుకోవాలని ఎంపిడిఓ మస్తాన్ వలి తెలిపారు.

## రోటరీ పర్చూరు క్లబ్‌కు గవర్నర్ ప్రశంసలు

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి క్లబ్ సేవలను అభినందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.శరత్ చౌదరి పర్చూరు క్లబ్‌ను విజిట్ చేశారు.క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యం లో గత ఆరు నెలల్లో పర్చూర్ క్లబ్ వారు చేసిన 37 ప్రోగ్రాం పనులను సమీ క్షించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సంవత్సరం చేసిన ప్రోగ్రాంలలో 2261 మంది లబ్ధిదారులకు రూ. 7,75,810 విలువైన పనులు చేశారు. గ్లోబల్ గ్రాంట్ కింద ఉప్పుటూరు, పర్చూరు వాగుపై చెక్ డ్యాం నిర్మించమని సభ్యులు అడిగారు. గ్రౌండ్ లెవెల్ నిర్మాణం చేపట్టినట్లయితే, మేము సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ముందుగా నాగుల పాలెం ఆర్‌సిసి వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ రమేష్ చంద్ర,కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు నాగభైర శ్రీనివాస రావు,నాగుబడి సుబ్బారావు కెఆర్ కె.ప్రసాద్, కొల్లా నరేంద్ర కుమార్,గడ్డిపాటి శ్రీనివాసరావు,పోలిశెట్టి చంద్ర శేఖర్, పాబోలు వెంకన్న,కోట హరిప్రసాద్, కోటా శ్రీనివాసరావు,కాసా అశోక్ కుమార్,కోడూరు సుబ్రహ్మణ్య చారి,కాల్వ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాడి రైతులకు ఆర్థిక చేయూత

**విశాలాంధ్ర - యద్దన పూడి :** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల అభివృద్ధికి అన్ని విధా ల చేయూత అందిస్తుం దని మండల టిడిపి నాయకులు అన్నారు. గ్రామాలలో ఏర్పా టు చేసిన మినీ గోకులం షెడ్‌లను తెలుగుదేశంపార్టీ మండల నాయకులు, నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుద్దె తారక రామారావు, రాయపాటి సీతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు,యద్దనపూడి మండలంలో మొత్తం 25 షెడ్లు మంజూరు చేశారిని,ఈ మినీ గోకులం షెడ్డు నిర్మాణం వల్ల రైతులకు ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తుందని, ఈ షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.2,30,000లు కేటాయిస్తుందన్నారు. యద్దనపూడి గ్రామంలో నాయకులు కనపర్తి నాగేశ్వరరావు చొరవతో రైతు కొమ్మాలపాటి వెంకటరత్నం ఏర్పాటు చేసుకున్న షెడ్డును నాయకులు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోయ సతీష్, కొరటాల వంశీకృష్ణ, వజ్జా సుబ్బరామయ్య, వరద బాబు, సింగ్ చంద్రశేఖర రావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్, పటాన్ మస్తాన్ వలి, యలమంద, సుధాకర్, అశోక్, మోషే రాఘవులు, ఎంపీడీవో, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్నా

**విశాలాంధ్ర - చీరాల :** తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని వల్లేపు వేణు అన్నారు. స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ వడ్డేర లందరూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వల్లెపు వేణు మాట్లాడుతూ ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వ్యక్తిగత సైనికునిగా ఉండి, బ్రిటీషు వారిపై జరిపిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అలాంటి మహనీయుని చరిత్ర నేటి యువతకు ఆదర్శమన్నారు. ఓబన్నలాంటి పోరాట యోధుల చరిత్ర వెలికి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఓబన్న లాంటి స్వాంతంత్ర్య సమరయోధుల చరిత్ర భావి తరాల పౌరులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంచాలా చిన్న, వెంకయ్య, గుంజి శ్రీనివాసరావు, బత్తుల ఏసు బాబు, చల్లా నాగరాజు, కుంచాల తిరుపతయ్య, మహిళలు పాల్గొని ప్రభుత్వం అధికారికంగా గుంటూరులో చేస్తున్న జయంతి వేడుకలకు తరలి వెళ్ళారు.

## గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాల్లో నాటక రంగాన్ని ప్రోత్సహించటం అభినందనీయమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామ ఎన్టీఆర్ కళాపరిషత్ ప్రతినిధుల బృందం ఎమ్మెల్యే ఏలూరిని విజయవాడలో కలిసి ఈనెల 15వ తేదీ నుంచి జరుగు ఎన్టీఆర్ కళా పరిషత్ నాటక పోటీలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాలుగా ఎన్టీఆర్ పేరు మీద కళాపరిషత్ ఏర్పాటు చేసి మంచి పేరు సంపాదిం చారని, గ్రామీణ ప్రాంతాలలో నాటిక రంగాన్ని ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, గుదే పాండురంగారావు, కొరటాల వంశీకృష్ణ, పోపూరి హనుమంతురావు, పోపూరి సాంబశివరావు, కళాపరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆటలపై ఆసక్తి పెంచుకోవాలి : ఎమ్మెల్యే మాలకొండయ్య

**విశాలాంధ్ర - చీరాల :** క్రీడలు శారీరిక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం పేరాల స్పోర్ట్స్ అండ్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిస్టిక్ లెవెల్ క్రికెట్, ఫుట్బాల్ టోర్నమెంట్ ఆంధ్రరత్న మునిసి పల్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యాపరంగా రాణిస్తూనే క్రీడా పరంగా రాణించాలని, జిల్లాకు,రాష్ట్రానికి,దేశానికి తమ సేవలను అందించాలన్నారు. నైపుణ్యం కలిగిన క్రీడాకారులు వారి స్థానిక ప్రాంతాలకు మించి గుర్తింపు పొందాలని,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడలతోనే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని,అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపీ స్పోర్ట్స్ పాలసీ ఉంటుందని క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మధుసూదన రెడ్డికి వైసీపీ నాయకుల అభినందలు

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డిని నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నాయకులు కలసి అభినందనలు తెలిపారు. దృశ్యా లువా, పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్యకర్తలను, నాయకులను ఏకతాటిపై నడిపించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని,పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఆయన కలిసిన వారిలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు కటారి అప్పారావు, లంక శివ,చినగంజాం సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసోది బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి, చెరుకూరి ఎంపీటీసీ సభ్యులు వీరయ్య, నాగులపాలెం పార్టీ నాయకులు శేషగిరి పాల్గొన్నారు.

## పండుగలు భారతీయ సంస్కృతికి చిహ్నాలు

**విశాలాంధ్ర - చీరాల :** పండుగలు భారతీయ సంస్కృతికి చిహ్నాలనీ విఆర్ఎస వైఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ పొగడ దండ రవికుమార్ అన్నారు. శనివారం చీరాల విఆర్ఎస్‌వైఆర్ఎన్ కళాశాల ఆవరణలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భారతీయ సంస్కృతిలోని పండుగల ప్రాముఖ్యత అలవాటు చేయడం ద్వారా దేశ సంస్కృతిని సాంప్రదాయాలను పాటిస్తారన్నారు. ప్రస్తుత విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేసేందుకు కళాశాలలో సంక్రాంతి పండుగ నిర్వహించి,పండుగ నేపథ్యం తెలియజేసామన్నారు.అనంతరం కుర్చీలాట,తాడు లాగుడు,ఉట్టి కొట్టుడు,సంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా అధ్యాపకులు బులసల ఉమ శంకర్ వేసిన హరిదాసు గెటప్ నిలచింది.ఈ కార్యక్రమంలో పట్టాభి దానయ్య,ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది,కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల, హరనాథ్ బాబు అన్నారు. శనివారం నిజాంపట్నం పంచాయతీ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో నిజాంపట్నం పంచాయతీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు అందించడానికి ఏర్పాటు చేసిన అప్రాన్ షర్టులు,రగ్గులులను హరనాథ్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలం దరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారిని రెడ్ క్రాస్ సొసైటీ వారు గుర్తించి వారికి సహాయ, సహకారాలు అందించడంతో పాటు సమాజంలో స్వచ్ఛందం గా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఉప సర్పంచ్ ఎం.మార్కండేయులు,ఎంపీటీసీ నాజర్ ఖాన్, మెంబర్ అక్క రాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాం పట్నం చైర్మన్ కే.గౌరీ శంకర్,జాయింట్ సెక్రెటరీ బసవరాజు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

**విశాలాంధ్ర - బాపట్ల రూరల్ :** మండలంలోని మరిప్రోలువారిపాలెం పంచాయితీ మద్దిబోయినవారిపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సిసి రోడ్డును రిబ్బన్ కట్ చేసి శీలఫలకాన్ని ప్రారంభోత్సవం చేశారు.ఏపీలో బాపట్ల నియోజకవర్గ అభివృద్ధిలో ప్రథమ స్థానంలోఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కమల సాంబశివరావు,జనసేన పార్టి మండల అధ్యక్షులు దాసరి యేసుబాబు,బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి గుడిపల్లి సాంబశివరావు,ఎంపిడిఓ బాబురావు, పంచాయితీ సెక్రటరీ సుధాకర్,గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు,సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు : సీఐ

**విశాలాంధ్ర - అద్దంకి :** అక్రమంగా మద్యం విక్రయాలు జరి పితే సంబంధిత వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అద్దం కి ఎక్సైజ్ సీఐ ఎ.భవాని తెలిపారు.శనివారం కొరిశపాడు మండలం దైవాల రావూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రోజాను అరెస్టు చేసి ఆమె వద్ద అమ్మకానికి ఉంచిన ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## పేదలకు అల్పాహారం పంపిణీ

**విశాలాంధ్ర - చీరాల :** నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పేరాల చిన్న రథం కూడలిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పించి పేదలకి అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజ్ఞ హాస్పిటల్ వైద్యులు పి.శ్రీనివాస్ విచ్చేసి సుభాష్ చంద్రబోసు విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించి పేదలకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి,కార్యదర్శి పవని భాను చంద్ర మూర్తి రమేష్,రామారావు నాగేశ్వరరావు, చంద్రమౌళి, వెంకటేశ్వరరావు, మణి,మహానంది పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన హనిమిరెడ్డి

**విశాలాంధ్ర - బల్లికురవ :** అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు వైసీపీ నాయకులను అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పానెం చిన్న హనిమిరెడ్డి పరామర్శించారు. వల్లాపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు మాజీ సొసైటీ అధ్యక్షులు మంచాల శ్రీనివాస రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం శ్రీనివాస రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన జాగర్లమూడి వీరాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతుండుగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈయన వెంట మండల వైఎస్ఆర్సీపీ నాయకులు దేవినేని కృష్ణ బాబు తదితరులు ఉన్నారు.

## కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

**విశాలాంధ్ర- సంతనూతలపాడు :** మండలంలో కోడి పందేలు నిర్వహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి అజయ్ బాబు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ పలువురికి కోడి పందాలు పేకాటలు నిర్వహిస్తే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కోడిపందాల సమయంలో కోడి కాళ్లకు వినియోగించే కత్తులని సప్లై చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో కోడిపందాలు నిర్వహించిన వారికి పిలిపించి ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు. మండల ప్రజలకు ఈ సందర్భంగా భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## సీసీ రోడ్లు, మినీ గోకులం షెడ్లు ప్రారంభం

**విశాలాంధ్ర - కర్లపాలెం :** మండల పరిధిలోని పేరలి, పెద్ద గొల్లపాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించినటువంటి సీసీ రోడ్ల,మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఈ రాజన్న, రమేష్, ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఈఓపి ఆర్‌డిఐ శ్రీనివాసరావు, ఎంఆర్ఓ సుందరమ్మ, సచివాలయం సిబ్బంది, ఎంపీపీ యారం వనజ, గ్రామ పార్టీ అధ్యక్షులు భోజన వెంకటస్వామి,వమిడి రవీంద్ర,నక్కల వెంకటస్వామి,పేరలి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు డి.రాజా, గొర్రెముచ్చు వీరయ్య,కాగిత విజయరాజు, మేకల విక్టర్ బాబు,జోగి రాజేష్, చిట్టిబాబు, మేకల బెంజిమెన్, దాసరి రత్నరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎంపీపీ తాటికొండ

**విశాలాంధ్ర - తాళ్లూరు :** పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తూ, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వంపని చేస్తున్నదని ఎంపీపీ తాటి కొండ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని శివరాంపురం గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద్ర నిర్మించిన గోకుల్ షెడ్డు ఎంపీపీ తాటికొండ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ మాట్లాడుతూ రైతాంగం పాడి పరిశ్రమపై ఆధార పడి జీవనంసాగిస్తూ ఉన్నారని, రైతాంగ సంక్షేమం కోసం టీడీపీ కూటమి ప్రభు త్వం కృషి చేస్తున్నదన్నారు. సీఎం చంద్రబాబు రైతాంగానికి సహకారం అందించేందుకుకృషి చేస్తున్నదన్నారు. సీఎం చంద్రబాబు రైతాంగానికి సహకారం అందించేందుకు 90శాతం సబ్సిడీపై గోకులం షెడ్లను మంజూరు చేశారన్నారు. షెడ్డు నిర్మాణానికి రూ2,30,000లు మంజూరు చేసిందని, రైతు తన వాటాగా 30 వేలు చెల్లించటం జరిగిందన్నారు. రైతాంగ కుటుంబం ఇబ్బందులు పడకుండా జీవనం సాగించే దుకు గోకులం షెడ్ ఎంతో ఉపయోగ పడుతున్నదన్నారు. గ్రామాల్లో మహిళలకు ఈపథకంద్వారా మేలు జరుగుతుంద న్నారు. ఎంపీడీవో కె. సుందరరామయ్య మాట్లా డుతూ మండలంలో 29 గోకులం షెడ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గోకులం షెడ్ మంజూరైన లబ్ధిదారులు త్వరిత గతిన షెడ్లు నిర్మించుకోవాలని, లేకుంటే శాంక్షన్ రద్దు పరిచి కొత్తవారికి మంజూరు చేయటం జరుగుతుందన్నారు. రైతాంగం త్వరితగతిన షెడ్లు నిర్మించాలన్నారు. ఎంపీపీ తాటి కొండ శ్రీనివాస రావు గోకులం షెడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మండల టీడీపీ అధ్యక్షులు బి.ఓబుల్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శులు కొండారెడ్డి, రమేష్ బాబు, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వ రరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, ఏపీవో మురళి, పశువైద్యాధికారి ప్రతాప్ రెడ్డి, టీడీపీ నాయకులు గొంది రమణారెడ్డి(సమర), రాచకొండ వెంకట్రావు, ఐ.శ్రీని వాసరెడ్డి, జి.లక్ష్మీనారాయణ, పిన్నిక రమేష్, రామ కోటిరెడ్డి, సూరిబాబు, జనసేననేత హనుమంత రావు, సుబ్బారావు, ఫీల్డ్ అసిస్టెంట్ బాచిరాజు, ఇంచార్జి ఈసీ గురుబాబు, టీఏలు, ఎస్ఏలు పాల్గొన్నారు.

## అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర - బేస్తవారిపేట :** అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంబం మండలం తురిమెళ్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి మాదా సుభద్ర, రావిపాడు మాజీ సర్పంచ్ మద్దుకూరి కోటయ్య, బీసీ గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు బోయిళ్ల రోషన్ బాబు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మాద నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు యేరువ వెంకటేశ్వర్లు, చిట్టెంశెట్టి పెద్ద ఈశ్వరయ్య, వరికుంట్ల వెంకటసుబ్బయ్య, బల్లవరం రోశయ్య, చిట్టెంశెట్టి మురళీకృష్ణ, ముద్దపాటి సుబ్రహ్మణ్యం, ఇడమడుగు వెంకటేశ్వర్లు, బత్తిని తిరుపతయ్య, దుగ్గి కృష్ణమోహన్ , దుగ్గి శ్రీనివాసులు, గంగనపల్లి వెంకటసుబ్బయ్య, బోయిళ్ల శివ, భీమవరం వెంకటసుబ్బయ్య, యేరువా లక్ష్మయ్య, మాదా రంగస్వామి, మాద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ క్లస్టర్ గేమ్స్

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** సీసా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అకాడమీ తరపున క్లస్టర్ గేమ్స్ సీసా కన్వీనర్ ఎన్.శ్రావణ్ కుమార్ బాపట్ల నియోజక వర్గం కొండుబొట్లపాలెంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజక వర్గ జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో చివ్వాకుల సాం బయ్య, ఉలిచి వెంకయ్య, శ్రీనివాసరావు, కాసాని బుల్లి, రాంబాబు, పిడి శివన్నారాయణ పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు ఓబన్న

**విశాలాంధ్ర - సింగరాయకొండ :** బీసీల ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో వడ్డెర నాయకులు వల్లెపు రవి ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు శనివారం సింగరాయకొండ మండలం కలికివాయ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించటం పై వారు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారని, సీఎం చంద్రబాబు నాయుడుని పొగడ్తలతో వారు కొనియాడారు. అలాగే అతి త్వరలో కలికివాయ గ్రామంలో చిరస్మరణయుడైన వడ్డెర నాయకుడు ఓబన్న విగ్రహ ప్రతిష్టాపన చేసి ఆయనకు నిజమైన ఘనమైన నివాళులు అర్పిస్తామని ఈ సందర్భంగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి తన్నీరు సుబ్బారావు, తన్నీరు రమణయ్య, బెల్లంకొండ కృష్ణ, మండే వెంకటేశ్వర్లు, వల్లెపు రాఘవులు, తన్నీరు కృష్ణయ్య, కుంచాల శ్రీను, గుంజి ప్రభుదాస్, తన్నీరు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల డైరీలను తనిఖీ చేసిన ఎస్ఐ మల్లికార్జున రావు

**విశాలాంధ్ర - తాళ్లూరు :** మండలంలోని పలు డైరీ కేంద్రాలను పాల సేకరణ కేంద్రాలను ఎస్ఐ మల్లికార్జునరావు శనివారం తనిఖీ చేశారు. పాల డైరీ కేంద్రాల్లో కల్తీ చేస్తున్నారన్న ఆరోపణలతో స్పందించిన ఆయన తన సిబ్బందితో కలిసి పల కేంద్రాలను తనిఖీ చేశారు. పాల సేకరణ సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. డైరీలోని పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ మోహన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ

**విశాలాంధ్ర - చీరాల :** ప్రతి ఒక్కరు క్రీస్తు వలే ప్రేమ కరుణ దయ కలిగి ఉండాలని రెవరెండ్ పాస్టర్ గుమ్మడి రత్నప్రకాష్ అన్నారు. శనివారం చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం పెనుయేలు మినిస్ట్రీస్‌లో లవ్ ఫీస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ గుమ్మడి రత్న ప్రకాష్,ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసు రత్నంలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక లక్ష్యంతో భూమి మీదకు వస్తారని, తమ జీవిత లక్ష్యం ఏమిటో తెలుసుకుని చేరే విధంగా కృషి చెయ్యాలన్నారు. అనంతరం సంఘమిత్ర సేవ సొసైటీ ఆధ్వర్యంలో చింతా సౌభాగ్యం జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.

# భోగిమంటల్లో విద్యుత్తు చార్జీల బిల్లులు : సీపీఎం

**విశాలాంధ్ర - ఒంగోలు :** విద్యుత్ చార్జీలు పెంచబోము అంటూనే వినియోగదారుల మీద విపరీతమైన భారాలు మోపిన ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఈ నెల 13వ తేదీన భోగిమంటల్లో విద్యుత్ చార్జీల బిల్లులను దగ్ధం చేయాలని ప్రజలకు సిపిఎం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా నాయకులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. సమావేశ నిర్ణయాలను సిపిఎం జిల్లా కార్యదర్శి యస్. కె . మాబు పత్రికలకు వివరించారు. గత ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ ఛార్జీల భారం మోపినప్పుడు నాడు ప్రతిపక్షంగా ఉన్న వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారని, బాదుడే బాదుడని చర్చ చేశారని గుర్తు చేశారు. అంతేకాక తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదని ప్రజలకు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక ఇష్టారీతిన రకరకాల రూపాల్లో ప్రజల మీద విద్యుత్ భారాలు మోపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా ఈ చార్జీల పెరుగుదలకు గత ప్రభుత్వం నిర్ణయాలే కారణమని అనటం ప్రజల్ని మభ్య పుచ్చటమేనని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు పద్ధతులు అనుసరిస్తే వాటిని సరిచేయాల్సిన ప్రభుత్వం సరి చేయకుండా, వాటినే అమలు చేస్తూ తప్పించుకునే సాకులు చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ఎప్పుడో వాడుకున్న విద్యుత్తుకు ఇప్పుడు చార్జీలు చెల్లించడం అనే ఈ సంస్కరణల పద్ధతిని సిపిఎం గత ప్రభుత్వ కాలంలోనూ నేడు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. ఈ సంస్కరణల పద్ధతిలో విద్యుత్ వాడుకొన్న చార్జీల కంటే అదనపు చార్జీలే అధికంగా ఉంటాయని ఇది ప్రజలను దోసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టటమేనని ఆయన అన్నారు. కరువు, అధిక వర్షాలు, కష్టాలతో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోకపోగా జిల్లా ప్రజల మీద 78 కోట్ల విద్యుత్ చార్జీల అదనపు భారం మోపటం అన్యాయమని ఆయన అన్నారు. ఈ విద్యుత్ చార్జీల భారాలను నిరసిస్తూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా భోగి మంటల్లో విద్యుత్ చార్జీల బిల్లులను దగ్ధం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరి మిర్చి లాంటి పంటలకు కూడా నష్టం కలిగిందని ఆయన తెలియజేశారు. పంట నష్టపరిహారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల చట్టం ప్రకారం క్వింటాలుకు 1750 చొప్పున ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయనందున ప్రైవేటు వ్యాపారులకు 1300, 1400 కే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులు కొచ్చి నష్టపోతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే ప్రజలను కదిలించి ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశానికి ముందుగా ఇటీవల కాలంలో ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ మరణించిన వారికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, డి సోమయ్యా, ఎం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది తీరు ప్రశంసనీయం

- మహిళ ప్రాణాలను కాపాడిన సూర్యలంక అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులు

**విశాలాంధ్ర - బాపట్ల :** పట్టణంలో నివాసముండే 26 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళ వ్యక్తిగత కారణాలతో చనిపోవాలనే ఉద్దేశంతో శనివారం సూర్యలంక సముద్రపు తీరంలో ఆత్మహత్యకు యత్నించినది. గస్తీ విధులలో ఉన్న సూర్యలంక అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి, అప్రమత్తంగా వ్యవహరించి ఆమె ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి బంధువులను పిలిపించి వారికి అప్పగించారు. అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులు త్వరితగతిన స్పందించి అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఆత్మహత్యకు యత్నించిన మహిళను ప్రాణాలతో చూడగలుతున్నామని, పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు ప్రశంసనీయమని, యాత్రికుల రక్షణకు జిల్లా ఎస్పీ తీసుకున్న రక్షణ పరమైన చర్యలు అమోగమని యాత్రికులు కొనియాడారు. అవుట్ పోస్ట్,మెరైన్ పోలీసులకు, జిల్లా ఎస్పీకి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# వడ్డే ఓబన్నను స్మరించుకోవాలి

## జేసీ ప్రఖర్ జైన్

**విశాలాంధ్ర - బాపట్ల :** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వడ్డే ఓబన్నను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. శనివారం వడ్డే ఓబన్న 218 జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ఘనంగా నివాళులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. శిస్తు వసూలుకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నంసింహారెడ్డితో కలిసి ఓబన్న పోరాటాలు చేసి ప్రజల కోసం నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సంస్థ సేవలు వేల కట్టలేనివి

**విశాలాంధ్ర - మార్కాపురం :** సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి మరియు స్వతంత్ర టీవీ ఛానల్ ఆధ్వర్యంలో శనివారం రెడ్డి మహిళ కళాశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలలో అతి ముఖ్యమైన పండగ అయిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కులాలకు, మతాలకు,వర్గాలకు అతీతంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు వేల కట్టలేనివని అన్నారు. ఒకవైపు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరోవైపు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం మానవతా స్వచ్ఛంద సంస్థకే సాధ్యమనివెంకట రెడ్డి అన్నారు. మానవ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ తమ సంస్థ మరియు స్వతంత్ర టీవీ ఛానల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ముగ్గుల పోటీలకు మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన రావడం ఆనందంగా ఉందని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె అన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై. చలమయ్య గుంటక చెన్నారెడ్డి, ఆ సంస్థ జిల్లా కార్యదర్శి యల్లమందరెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు.


**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : మార్కాపురం**

O.S. No. 777/2023

బోరిగొర్ల గంగమ్మ ... వాది

Vs.

మూడమంచు శివయ్య ... ప్రతివాది

నోటీసు

To

మూడమంచు శివయ్య, S/o గురవయ్య,
R/o అమానిగుడిపాడు పోస్టు మరియు గ్రామం,
యర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది పలుమార్లు నీకు నోటీసులు పంపించినను వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచే గౌరవనీయులైన కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు చేసియున్నారు. ఇందు విషయమై నీకు అక్షేపణలు ఉన్న యెడల తేది **24-01-2025** పై కోర్టులో ఉదయం **10-00** గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును అని ఖండితముగా తెలియజేయుచున్నాము.

హియరింగు తేది : **24-01-2025**

**బత్తినేని వెంకటేశ్వర్లు**
పిటీషనరు తరపు న్యాయవాది, మార్కాపురం


# అశ్రునయనాలతో ఆర్ఎఎస్సై సంపూర్ణ రావు అంతిమ యాత్ర

**విశాలాంధ్ర - చీరాల రూరల్ :** ప్రమాదంలో మృతి చెందిన ఆర్మ్ డ్ రిజర్వ్ ఎఎస్సై సంపూర్ణరావు అంత్యక్రియలు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో పోలీసు లాంఛనాలతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ తెలి పారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంపూర్ణరావు అంత్యక్రియలు శనివారం పేరాలలోని గాంధీ నగర్లో ఉన్న స్మశాన వాటికలో నిర్వహించారు.సంపూర్ణరావు మృతి పట్ల జిల్లా ఎస్పీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన మృతిపట్ల చీరాల డిఎస్పి మొహమ్మద్ మోయిన్,ఏఆర్ డిఎస్పి విజయ సారథి,ఆర్ఐలు,చీరాల 1వ,2వ పట్టణ,రూరల్ సిఐలు,సహోద్యోగులు విచారం వ్యక్తం చేసి పేరాల గాంధీ నగర్లో వారి స్వగృహంలో ఉన్న ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. సంపూర్ణరావు 1991లో కానిస్టేబుల్గా పోలీస్ శాఖలోకి ప్రవేశించి వివిధ పదోన్నతులు పొంది ప్రస్తుతం బాపట్ల ఆర్మ్ రిజర్వ్ విభాగంలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విధులకు వెళ్ళుతుండగా చీరాల మండలంలోని ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఆయనకు భార్య,ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 25,000నగదును ఆయన సతీమణికి అందించారు.


**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా: డోర్ నం.54-20-10/1ఏ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బీఐ బ్యాంక్ఎదుట, మెయిన్‌రోడ్డు, గురునానక్‌కాలనీ, విజయవాడ-520008. CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

| ప. సం. | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం. | ఎన్‌పీఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి సుశ్మిత మరుప్రోలు....రుణగ్రహీత, 2. శ్రీ శివగోపి రెడ్డి మరుప్రోలు ... సహ-రుణగ్రహీత, ఆర్/ఓ .9-169, మరుప్రోలువారిపాలెం, మెయిర్ రోడ్డు దగ్గర, మరుప్రోలువారి పాలెం, రూరల్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522101. **రుణఖాతా సంఖ్య: AP-GNT-GNTR-A000000426** | 05.12.2024 | 03/01/2025 & తేదీ :20/12/2024 నాటికి వడ్డీతో **రూ.30,81,756/-**(ముప్పై లక్షల ఎనభై ఒక్కవేల ఏడు వందల యాభైఆరు రూపాయలు మాత్రమే) |
| | **ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు:** - బాపట్ల జిల్లా, బాపట్ల సబ్ జిల్లా, బాపట్ల మున్సిపాల్టీ, బాపట్ల గ్రామం, డి.నం.1009/4లో 435.6 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. హద్దులు: తూర్పు: గునిమిని పోలిరెడ్డి ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: అక్కల యానాదిరెడ్డి ఆస్తి, ఉత్తరం: రాజు లక్ష్మారెడ్డి ఆస్తి. | | |

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

**తేదీ : 12.01.2025, ప్రదేశము : ప్రకాశం** సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర- కనిగిరి : సంక్రాంతి పండుగ సందర్భంగా కనిగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కబడ్డీ పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కనిగిరి పట్టణ సీఐ షేక్ ఖాజావలి సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు వై.రవీం ద్రబాబు,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సీపీఐ మండల కార్యదర్శి రామారావు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్య దర్శి పందిటి మోహన్, అడ్వకేట్ షాహిద్, ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్ర మాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కబడ్డీ,కోకో వంటి క్రీడలు ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడస్ఫూర్తితో మెలగాలని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సీఐ ఖాజా వలి విద్యార్థులతో కబడ్డీ ఆడి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు. అలానే ఈ కబడ్డీ క్రీడా పోటీలు ఈనెల 11 వ తారీకు నుంచి 13వ తారీకు వరకు జరుగు తాయని గెలిచిన వారికి 14వ తారీఖున బహుమ తులు అందజేస్తారని ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ శాల ప్రధానోపాధ్యా యులు పీసీపల్లి మండల ఎం ఈఓ సంజీవ్, ఏఐవై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా సుబ్బారావు, కన్వీనర్ షేక్ నజీముద్దీన్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, మండల కన్వీనర్ సయ్యద్ ఇస్రాఫ్,పట్టణ కన్వీనర్ సురేష్, గణేష్, బాలిరెడ్డి, ఖాసిం పీరా మహిళా సంఘం నాయకు రాలు అంజమ్మ పాల్గొన్నారు.

## అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్సై

విశాలాంధ్ర- పీసీపల్లి : మండల పరిధిలోని ప్రజలం దరూ సంక్రాంతి పం డుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపు కోవాలని స్థానిక ఎస్సై కోటయ్య మండల ప్రజ లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా పండు గలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జూదగాళ్లను కోడి పందాలుకు అనుమతి లేదన్నారు. సంక్రాతి పండుగ ముసుగులో జూదాలు కోడిపందాలు, జల్లికట్టు లాంటి క్రీడలు ఇతర చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. వ్యసనాలకు బాని సలై పండగల పూట కూడా వినోదం పేరుతో కోడి పందాలు జూదం ఆడి నష్టపోయి కుటుంబాలలో శోకాన్ని నింపవద్దని హితవు పలికారు. కుటుంబ సమేతంగా పండగలను జరుపుకోవాలని సూచించారు.

## రేనాటి ముద్దుబిడ్డ... 'ఓబన్న'

### జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : రేనాటి ముద్దుబిడ్డ ఓబన్న అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగు నాట తొలిసారి సవాల్ చేసిన సైరా.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి మిత్రుడు. జీవితంలోను, పోరాటంలోను, మరణములోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి ఆయనను స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించింది. ప్రతి జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని నిర్ణయిం చింది. ఈ నేపథ్యంలో వడ్డే ఓబన్న చరిత్ర ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేపు తుంది. తెల్ల దొరల వెన్నులో వణుకు పుట్టించిన రేనాటి వీరుడు. బ్రిటిష్ వారి పై సమరం చేస్తూ, గెరిల్లా పద్ధతుల్లో బ్రిటీష్ ఖజానాపై దాడులు చేస్తూ ,నల్ల మల కేంద్రంగా పోరాట వ్యూహాలకు పదును పెట్టి, జగన్నాథ కొండ వద్ద పటు బడి 39ఏళ్లకే అమరత్వాన్ని పొందారని స్వరూపారెడ్డి అన్నారు.

## ప్రజారోగ్యానికి పెద్దపీట

### మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్‌శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ శనివారం అద్దంకి నియోజకవర్గం లోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 22 మందికి సంబంధించి రూ.43 లక్షల చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పేదలకు అండగా నిలబడుతోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం అంపశయ్య మీద ఉందేదని,కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజారోగ్యా నికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తు న్నట్లు గుర్తు చేశారు.

## గోపిరెడ్డికి పోతుల పరామర్శ

విశాలాంధ్ర - పొన్న లూరు : మండలంలోని చెరుకు పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు శనివారం ఆయన నివాసం వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు, క్షేమ విచా రాలు తెలుసుకున్నారు. రామా రావు మాట్లాడుతూ ఈశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకొని ఎప్పటిలాగే ఆరోగ్యంగా ఉండాలని ఉండాలని అన్నారు. ఈయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, జె సి ఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి కడియాల రమణయ్య ఇతర నాయకులు ఉన్నారు.

## నాణ్యత లోపం తేటతెల్లం

- మూడు రోజులకే నేర్రలు కొట్టిన సీసీ రోడ్డు
- పెద్దారవీడు మేజర్ పంచాయతీలో బయటపడ్డ వైనం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని పెద్దార వీడు గ్రామంలో కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని ప్రతి గ్రామంలో సిసి రోడ్లను మం జూరు చేసింది. పెద్దారవీడు మేజర్ పంచాయతీకి 40 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను అధికారులు మంజూర చేసినప్పటికీ ఆర్లో కాంట్రాక్టర్లు పనులు చేశారు. అయి నప్పటికీ ఆ రోడ్లలో నాణ్యత లోపించి మూడు రోజుల ముచ్చటగా రోడ్ల నాణ్యత బయటపడింది. దీంతో ఈ రోడ్లు మూడు రోజులైనా ఉంటాయా ఉండవా అని ప్రజలు నోరు ఎళ్లా పెట్టి చూస్తున్నా వైనం. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టం రీతిలో క్వాలిటీ లేకుం డా రోడ్లు వేశారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రోడ్లు నాణ్యత లేకుండా వేశారు అనేది దీనికి నిదర్శనం. ఉన్నతాధికారులు వేసిన రోడ్లను పూర్తిస్థాయిలో పరిశీ లిస్తే ఇంకా ఎన్ని జరిగి ఉంటాయని ఆరోపణలు ప్రజలు చేస్తున్నారు. ప్రజలు నిత్యం తిరిగే ప్రధాన రహదారి పడ మట పల్లె పాత రామస్వామి దగ్గర వేసినటువంటి రోడ్డు నేర్రెలు కొట్టింది నాణ్యత లోపం తేటతెల్లమైంది.

## మినీ గోకులం షెడ్లు ప్రారంభం

విశాలాంధ్ర - చీమకుర్తి : చీమకుర్తి మండలంలోని మువ్వా వారి పాలెం, గోనుగుంట పంచాయతీ లోని మినీ గోకులం షెడ్లును చీమ కుర్తి మండల స్పెషల్ ఆఫీసర్ పి.డి. జోసెఫ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ షెడ్లు ప్రారం భించిన వారికి రెండు పశువులకు లక్షల 50వేలు రూపా యలు, నాలుగు పశువుల ఉన్న వారికి ఒక లక్షా 85 వేలు, ఆరు పశు వులకు రెండు లక్షల 30 వేలు యూనిట్‌కు మంజూరు చేస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాస రావు, ఏ.పీ.వో. వెంకటస్వామి, టిడిపి ప్రెసిడెంట్ రాఘవరావు, ఎంపీడీవో రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సిఎస్పురం : స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా సిఎస్‌పురం, పడి యరాజుల నగర్‌లో జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వద్ద పనిచేస్తూ బ్రిటిష్ వారు దొరికిన కాల్పుల్లో వీరమరణం పొందిన వడ్డే ఓబన్న అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి టిడిపి నాయకులు ఎం.శ్రీనివాసులు, రాజు, వెంకటకొండయ్య, దేవండ్ల తిరుపతయ్య, బి.వి.రమణయ్య, వెంకటాద్రి,బందారు వెంకటరమణయ్య, బండారు మల్లికార్జున, బత్తుల శ్రీనివాస్, ఏడుకొండలు,వడ్డెరనాయకులు ఒడ్డె ఓబ్బన్న జయంతి వేడుక జరుపుకొని,వడ్డే ఓబ్బన్న విగ్రహ నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్లను సద్వినియోగం చేసుకోవాలి

### డ్వామా పీడీ జోసఫ్

విశాలాంధ్ర- నాగులుప్పలపాడు : మినీ గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పీడీ జోసఫ్ పేర్కొన్నారు. మండలంలోని హనుమాపురం గ్రామంలో ఆయన గోకులం షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పాడిపరిశ్రమను ప్రోత్సహిస్తోందన్నారు. దీనిలో భాగంగా పాడి రైతులకు గోకులం షెడ్లను నిర్మిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది కూడా రైతులను ప్రోత్సహించి షెడ్లు త్వరగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం ముందుంటోందన్నారు. యువతకు రాయితీపై రుణాలను అందుబాటులో ఉంచిందన్నారు. అదేవిధంగా వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ ద్వారా వివిధ పథకాల ద్వారా రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నియోజకవర్గపరిధిలోని ఐదు మండలాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం శనివారం వైకాపా కేంద్ర కార్యాలయం ప్రకటించింది.అద్దంకి మండలానికి గుజ్జుల జగన్మోహన్‌రెడ్డిని,సంతమాగులూరుకుఉరీట్ల నాగేశ్వరరావును,బల్లికురవకు దేవినేని కృష్ణబాబును,జె.పంగులూరుకు రావూరి శ్రీనివాసరావును,కొరిశపాడు మండలానికి పాలపర్తి శ్రీధర్ను,అద్దంకి మునిసిపాలిటీకి కాకాని రాధాకృష్ణమూర్తిని నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం పత్రికా ప్రకటన ద్వారా ప్రకటించింది.